క్లుప్తంగా

యువక మండలి సమావేశం

మరికల్: ఉమ్మడి జిల్లాలో మరికల్ యువక మండలి సంఘం పేరు ప్రతిష్ఠలకు ఎవరూ భంగం కలిగించవద్దని మండలి అధ్యక్షుడు రవి కిరణ్, ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర అన్నారు. యువక మండలి భవనంలో శనివారం ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో మాట్లాడారు. ఇటీవల కొందరు వ్యక్తులు నూతన కమిటీ అవమానించేలా ప్రవర్తించారని ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా చూడాలన్నారు.

రేషన్ షాపు ప్రారంభం



ధన్వాడ: మండల కేంద్రంలో నూతనంగా మంజూరు అయిన రేషన్ షాపును శనివారం సర్పంచ్ అమరేందర్‌రెడ్డి ప్రారంభించారు. పేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండారెడ్డి, నాయకులు పటేల్ నర్సిములు, బాబా, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడలకు విద్యార్థుల ఎంపిక



మక్తల్: ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసిలో ఈనెల 25 నుంచి 28 వరకు నిర్వహించే షూటింగ్‌బాల్ జాతీయ స్థాయి పోటీలకు తిలకిసింగ్, ఇందర్‌సింగ్, అక్షర, స్వప్న, షబాన ఎంపికయ్యారని షూటింగ్‌బాల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపాలం తెలిపారు. కార్యక్రమంలో తాన్‌సింగ్, అంబ్రేస్, రమేష్‌కుమార్, విష్ణు, రూప తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలోనే కాన్పులు సురక్షితం



మక్తల్: మండలంలోని కాచ్‌వార్ గ్రామంలో శనివారం ఆయుస్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ (జన ఆరోగ్య సమితి కార్యక్రమం) నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ గర్భిణులు ప్రభుత్వం అందించే సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పులు చేయించుకోవాలని సూచించారు. బీపీ, షుగర్ పేషంట్లకు ఉచితంగా మందులు అందించారు. 30 ఏళ్లు పైబడిన వారందరూ బిపి, షుగరు చెకప్ చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి, డాక్టర్ శోభారాణి, సర్పంచ్ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు సమాచారం ఇవ్వండి

ఊట్కూర్: స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలో పలు దొంగతనాల్లో నిందితుడిగా ఉన్న చాపలి భాస్కర్ ఆచూకీ తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని శనివారం ఎస్‌ఐ రమేశ్ ఒక ప్రకటనలో కోరారు. ఊట్కూర్‌లోని సర్దార్‌నగర్ వీధికి చెందిన నిందితుడిపై ఊట్కూర్, నారాయణపేట, మక్తల్ పోలీస్ స్టేషన్లలో దొంగతనం కేసులు నమోదయ్యాయని తెలిపారు. కొంతకాలంగా కోర్టుకు హాజరు కాకపోవడంతో అడిషనల్ జేఎఫ్ సీఎం కోర్టు నారాయణపేట నుంచి 82 సీఆర్‌పీసీ ప్రొసీడింగ్స్ జారీ చేసినట్లు వెల్లడించారు. ఎవరికైనా నిందితుడు కనపడితే తమకు సమాచారం ఇవ్వాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్‌ఐ తెలిపారు.

రెండు గ్రాముల బంగారం అందజేత



మక్తల్: పట్టణంలోని శ్రీపడమటి ఆంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల విగ్రహాలను తయారు చేసేందుకు వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి భీంరెడ్డి, ఉపాధ్యాయుడు రవీందర్‌రెడ్డి కుటుంబాలు కలిసి రెండు గ్రాముల బంగారాన్ని ఆలయ పూజారి ప్రాణేష్‌కుమార్‌కు అందజేశారు. అంతక ముందు ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో పూజారి అరవింద్, దాతల కుటుంబ సభ్యులు హిమబిందు, అనురాధ, గౌతమ్‌రెడ్డి, సుధీంద్రరెడ్డి, సిదార్థ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీతోనే సురక్షిత ప్రయాణం

- ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి
- డిపోలో రెండు బస్సులు ప్రారంభించిన అధికారులు



బస్సులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి తదితరులు

కోస్గి: సురక్షితమైన ప్రయాణానికి మారుపేరైన ఆర్టీసీ సేవలను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సూచించారు. నూతనంగా ఏర్పడిన కోస్గి డిపోకు సరిపడా బస్సులు లేకపోవడంతో ఎదురవుతున్న ఇబ్బందుల నేపథ్యంలో అదనంగా ఆరు బస్సులు కేటాయించాలని ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి ప్రభుత్వానికి లేఖ రాయడంతో మొదటి విడతగా రెండు బస్సులు మంజూరు చేసినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ మేరకు కోస్గి బస్ డిపోకు నూతనంగా మంజూరైన రెండు కొత్త బస్సులను శనివారం ఆర్టీసీ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రజలు ప్రైవేట్ వాహనాల్లో ప్రాణాపాయస్థితిలో ప్రయాణం చేయకుండా అవకాశం ఉన్న గ్రామాల ప్రజలు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలన్నారు. అనంతరం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో చేపట్టిన సీసీ నిర్మాణ పనులను పరిశీలించి, త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నూతనంగా మంజూరైన బస్సుల్లో ఎక్స్‌ప్రెస్ బస్సును హైదరాబాద్‌కు, పల్లె వెలుగు బస్సును తుంకిమెట్ల మీదుగా పరిగి రూట్‌కు నడపనున్నట్లు డిపో అధికారులు తెలిపారు. ఇందులో ఆర్టీసీ మహబూబ్‌నగర్ డిప్యూటీ ఆర్ఎం సత్యనారాయణ, నారాయణపేట డీఎం ఆంజనేయులు, ఎంఎఫ్ రాజశేఖర్, మున్సిపల్ చైర్‌పర్సన్ మ్యాకల శిరీష, జెడ్పీటీసీ ప్రకాష్‌రెడ్డి, కౌన్సిలర్లు మాస్టర్ శ్రీను, బాలేష్, జనార్దన్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ ఓం ప్రకాష్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్, నాయకులు మ్యాకల రాజేష్, వెంకట్‌నర్సిములు, వెంకట్రామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో తప్పులు లేకుండా చూడాలి



మక్తల్: ఓటరు జాబితాలో తప్పులు లేకుండా చూడాలని కలెక్టర్ శ్రీకోయ హర్ష అన్నారు. శనివారం మక్తల్ ఎంపీడీఓ కార్యాలయంలో బీఎస్ఓ, రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసంవత్సరంలో సార్వత్రిక ఎన్నికలు జరుగనున్నందున పారదర్శకంగా, తప్పులు లేకుండా చూడాలని చెప్పారు. బోగస్ ఓట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. బూత్‌కేంద్రం లెవల్‌లో బీఎల్‌ఓలను నియమించి వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానంలో జిల్లా ముందుందని అన్నారు. డిప్యూటీ తహసీల్దార్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి నిర్ధారణ చేసుకున్నాకే తొలగించడం చేయాలని చెప్పారు. తహసీల్దార్ తిరుపతయ్య, ఎంపీడీఓ శ్రీధర్, వివిధ పార్టీల నాయకులు మాజీ ఎంపీపీ కొండయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రవికుమార్, వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షుడు నరేందర్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, బీఎల్‌ఓలు ఉన్నారు.

ఉపాధి కూలీల హక్కుల కోసం పోరాడుదాం

నారాయణపేట టౌన్ : అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని లక్ష్మీపూర్, బోయిన్‌పల్లి, అత్వార్, అయ్యవారిపల్లి గ్రామాల్లో శనివారం ఉపాధి హామీ పనులు పరిశీలించారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ ఉపాధి కూలీ రోజుకు రూ. 600లు ఇవ్వాలని, టెంట్లు ఏర్పాటు చేసి వసతులు కల్పించాలన్నారు. కూలీలకు గడ్డపారలు, గంపలు, వైద్య కిట్లు అందించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యక్షుడు వెంకట్రాములు, కోశాధికారి హాజీ, భాగ్యమ్మ, ఎల్లమ్మ, సురేఖ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

- పాఠశాలలు, ఆస్పత్రి తనిఖీ చేసిన కలెక్టర్
- మద్వార్‌లో రైస్‌మిల్లర్లతో సమీక్ష



మక్తల్‌లో రైస్‌మిల్లును తనిఖీ చేసి, రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

మక్తల్: పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. శనివారం మక్తల్ మండలంలోని సత్యవార్, రుద్రసముద్రం, ముస్టిపల్లి, భూత్పూర్ గ్రామాల పాఠశాలల్లో పనులను పరిశీలించారు. రుద్రసముద్రంలో పనులు నత్తనడకన సాగుతుండటంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మక్తల్ ఎస్సీ బాలుర హాస్టల్‌ను పరిశీలించారు. బెడ్లు, మరుగుదొడ్ల పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. పనులు త్వరగా చేపట్టాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మక్తల్ ప్రభుత్వ ఆస్పత్రిలో ఓపీ వార్డులో రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

రైస్‌మిల్లర్లతో సమీక్ష..

మండలంలోని మాద్వార్ కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ శనివారం పరిశీలించారు. సంచులను రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లుకు తరలించాలని అధికారులను ఆదేశించారు. మక్తల్‌లో లిమ్రతెలంగాణ, వాసవి పవన్ రైస్ మిల్లులను తనిఖీ చేశారు. 2021–22 సంబంధిత సీఎంఆర్ బకాయిలు పంపిణీ వేగవంతం చేయాలని, గడువులోపు అందించాలని రైస్‌మిల్లు యజమానులను ఆదేశించారు. బియ్యం పంపిణీ చేయని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా అధికారి శివప్రసాద్‌రెడ్డి, హథిరాంనాయక్, శివప్రసాద్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్, ఎంపీడీఓ శ్రీధర్, ఎంఈఓ వెంకటయ్య, కన్యాకుమారి, సర్పంచ్‌లు కుర్వహన్మంతు, విజయలక్ష్మి, నారాయణరెడ్డి , డాక్టర్‌పార్వతి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

జన ఆరోగ్య సమితి కమిటీ ఏర్పాటు

ధన్వాడ: మండల కేంద్రంలో జన ఆరోగ్య సమితి కమిటీలను ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. సర్పంచ్ అమరేందర్‌రెడ్డిన చైర్మన్‌గా, బాలాజీ రావును కో చైర్మన్‌గా, డాక్టర్ సాయి సింధూజ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. అదేవిధంగా కొండాపూర్, చర్లపల్లి, కిష్టాపూర్, మందిపల్లి గ్రామాల్లో కమిటీలను ఏర్పాటు చేశారు.

దేశ అభివృద్ధి కోసం పార్థించండి



మాట్లాడుతున్న మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

నారాయణపేట: హజ్ పుణ్యయాత్రకు వెళ్లి దేశ, రాష్ట్రాభివృద్ధి కోసం ప్రార్థన చేయాలని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆకాంక్షించారు. జిల్లా కేంద్రంలోని మెట్రో గార్డెన్‌లో యాత్రకు వెళ్తున్న 47 మందికి శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. భారత ప్రభుత్వం నుంచి వచ్చిన హెల్త్‌కార్డులను అందజేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గందె చంద్రకాంత్, సయ్యద్ గయసుద్దీన్ ఖాద్రీ, సయ్యద్ జలాల్ హుసేన్, తదితరులు పాల్గొన్నారు.

అధికారుల అండతో ఇసుక అక్రమ రవాణా

కృష్ణా: మండలంలో కొంతకాలంగా కొందరు వ్యక్తులు ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని, వారిపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీపీ పూర్ణిమ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆమె మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కొంతకాలంగా ఇద్దరు వ్యక్తులు కృష్ణానది నుంచి రాత్రి, పగలు అనే తేడా లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయంలో అక్రమార్కులకు తహసీల్దార్ అండదండలు అందిస్తున్నారని ఆరోపించారు. గ్రామంలో ఇళ్లు నిర్మించుకుంటున్నా వారి పేరుపై తహసీల్దార్‌తో అనుమతులు తీసుకొని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారన్నారు. ఈ విషయంపై కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తున్నామని, అధికారులు ఇసుక అక్రమ రవాణా అడ్డుకోకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా అక్రమార్కులకు సహకరిస్తున్న తహసీల్దార్‌పై తగు చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

కోటకొండను మండలంగా ప్రకటించాలి

నారాయణపేట టౌన్ : కోటకొండను మండల కేంద్రంగా ప్రకటించాలని 11వ రోజు రిలే దీక్షలను ప్రారంభించి సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా జిల్లా కార్యదర్శి బి. రాము అన్నారు. అభంగాపూర్ గ్రామానికి చెందిన ప్రజాపంథా నాయకులు శనివారాం దీక్షలో కూర్చున్నారు. మండల సాధన సమితి నాయకులు యాదగిరి బాల్‌రాం, చెన్నప్ప. ఎడ్ల రాజు, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

పేదల జీవితాలను మార్చడమే లక్ష్యం



మక్తల్: పేదల జీవితాలను మార్చడం కోసమే తన ఉద్యోగానికి రాజీనామా చేశానని నారాయణపేట జిల్లా బీఎస్పీ అధ్యక్షుడు ఎంఈఓ వీఆర్ఎస్ లక్ష్మీనారాయణ అన్నారు. నారాయణపేట జిల్లాలోని బీఎస్పీని బలోపేతం చేసేందుకు ఆ పార్టీలో చేరానని తెలిపారు. రాజ్యాధికారంతోనే బహుజనులు జీవితాల్లో వెలుగులు వస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో బహుజనుల రాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలను మోసం చేస్తున్నాయని దుయ్యబట్టారు. కార్యక్రమంలో అర్జున్‌రాజు, చంద్రయ్య, చంద్రశేఖర్, నరేందర్, వెంకటయ్య, శ్రీనివాస్, పరశురాం, బాల్‌చందర్ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లకు సమావేశం



ధన్వాడ: జిల్లాలో నూతనంగా ప్రారంభించిన సమ్మర్ క్యాంపులో భాగంగా శనివారం ధన్వాడ క్లస్టర్‌లో పనిచేస్తున్న వలంటీర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్‌చార్జ్ రమేష్‌శెట్టి మాట్లాడుతూ విద్యార్థులకు ఆటపాటలతో బోధించాలన్నారు. ఉపాధ్యాయులు నరేందర్, శ్రీనివాసులు, సీఆర్పీ నారాయణ తదితరులు ఉన్నారు.

లోతు దుక్కులతో ప్రయోజనాలు

మాగనూర్: ఏప్రిల్, మే నెలల్లో రుతుపవనాలు వచ్చే ముందు వేసవిలో పడే వర్షాలను సద్వినియోగం చేసుకుని ప్రత్యేకమైన పనిముట్లతో వాలుకు అడ్డంగా పొలాన్ని దున్నుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని మాగనూర్ ఏఈఓ హరీష్ అన్నారు. పంటకోత అనంతరం బాగా గట్టి పడిన భూమిలో దుక్కి చేయడం వల్ల నేలబాగా గుల్లబారి తర్వాత పడే వర్షపు నీరు లోపలికి ఇంకడానికి అనువుగా తయారవుతుందన్నారు. నేల లోపలి పొరలను వదులు చేయడం వల్ల పంట మొక్కల వేరు వ్యవస్థ లోపలికి ప్రవేశించి తేమను, పోషకాలను సమర్థవంగా ఉపయోగించుకుంటాయి. దుక్కి చేయడం వల్ల గాలి లోపలికి చొరబడి సూక్ష్మజీవులు బాగా వృద్ధి చెందుతాయని తెలిపారు. మిగిలిపోయిన పంట అవశేషాలను సేంద్రియ, పచ్చిరొట్ట ఎరువులతో కలియదున్నడం వల్ల మట్టితో ఉన్న తేమతో కలిసి, కుళ్లి భూసారం పెరుగుతుందని వివరించారు.

దయాకర్‌రెడ్డికి పరామర్శ

మక్తల్: మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి అనారోగ్యంతో బాధ పడుతూ ఆయన హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దయాకర్‌రెడ్డిని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆస్పత్రిల్లో పరామర్శించారు. ఆయన సతీమణి సీతమ్మ, వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితితులపై అడిగి తెలుసుకున్నారు. దయాకర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని మంత్రి అకాంక్షించారు.

ఓబుల్‌శెట్టి ఈశ్వరమ్మ శత జన్మదిన వేడుకలు



కుటుంబ సభ్యులతో ఓబుల్‌శెట్టి ఈశ్వరమ్మ

మక్తల్: మండలంలోని పస్పుల దత్తక్షేత్రంలో ఓబుల్‌శెట్టి ఈశ్వరమ్మ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం ఆమె జన్మదిన వేడుకలను నాలుగు తరాల కుటుంబ సభ్యులు ఘనంగా జరుపుకొన్నారు. అనంతరం తులాభారం వంటి కార్యక్రమాలు చేశారు. బంధువులు ఈశ్వరమ్మ ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో బంధువులు సుశీలమ్మ, విట్టలయ్య, లింగమ్మ, సావిత్రమ్మ, మల్లికార్జున్, పుష్పవతి, నారాయణశెట్టి, పారిజాత, నర్సిములు, విజయలక్ష్మి, పరిమళవాబయ్య, శకుంతల, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక

కోయిల్‌కొండ: మండలంలో కోత్లాబాద్, మణికొండ, కోయిల్‌కొండ ప్రభుత్వ ఆస్పత్రుల పనితీరు మెరుగుపర్చేందుకు జన ఆరోగ్య సమితి కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమితి కన్వీనర్‌గా ఎంపీపీ శశికళ, కోకన్వీనర్‌లుగా జెడ్పీటీసీ విజయ్‌భాస్కర్‌రెడ్డి, డీప్యూటీ డీఎంహెచ్‌ఓ భాస్కర్ నాయక్, సెక్రటరీగా డాక్టర్ నరేష్ తదితరులు ఎన్నికయ్యారు.

22న కలెక్టరేట్ ముట్టడి



కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

దామరగిద్ద: ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 22 న చేపట్టనున్న జిల్లా కలెక్టరేట్ ముట్టడి విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, మహేష్ కుమార్ గౌడ్ కోరారు. మండలంలోని గడిమున్కన్‌పల్లి పని ప్రదేశానికి వెళ్లి కూలీలతో శనివారం మాట్లాడారు. అధికారులు స్పందించి వెంటనే వడదెబ్బకు గురికాకుండా కూలీలకు టెంట్ ఏర్పాటు చేయాలని, మెడికల్ కిట్‌లు అందించాలని సకాలంలో కూలీ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రషీద్, కూలీలు కిష్టప్ప, నర్సప్ప నరేష్, శంకరమ్మ, గోవిందమ్మ, అనంతమ్మ, మొగులమ్మ పాల్గొన్నారు.

అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



రోడ్ వంతెన పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

ఊట్కూర్: రాష్ట్ర అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం ఊట్కూర్‌లోని ఎంపీడీఓ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనతరం సామనూర్ గ్రామం వద్ద రోడ్ డ్యాం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ డ్యాం నిర్మాణానికై రూ.69 లక్షలు మంజూరయ్యాయని, పనులు నాణ్యతతో జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలంలో ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు సౌకర్యం కల్పించామని తెలిపారు. ఊట్కూర్‌లో కిమీ బీటీ రోడ్డు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, మురుగుకాల్వలు నిర్మించామన్నారు. ప్రభుత్వం పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను చేపట్టామన్నారు. మండలంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు 37 మందికి కల్యాణలక్ష్మి చెక్కులు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి, జెడ్పీటీసీ అశోక్‌కుమార్ గౌడ్, సింగల్ విండో అధ్యక్షుడు బాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఎల్లాగౌడ్, సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, తహసీల్దార్ తిరుపతయ్య, నాయకులు సుధాకర్‌రెడ్డి, అరవింద్‌కుమార్, రాంరెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



పరేడ్ నిర్వహిస్తున్న పోలీసులు

మక్తల్: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని మక్తల్ సీఐ సీతయ్య అన్నారు. శనివారం మక్తల్ సర్కిల్ పరిధిలో పోలీస్ సిబ్బందికి వీక్లి పరేడ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయాన్నే కనీసం అరగంట యోగ, ధ్యానం, వాకింగ్ ఇలా ఏదో ఒకటి చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. సాధ్యమైనంత వరకు బయట ఆహారం తినడం మానుకోవాలన్నారు. వీక్లి పరేడ్ వల్ల సిబ్బందికి క్రమశిక్షణ, ఐక్యమత్యంగా ఉండటం, ఫిజికల్ ఫిట్‌నెస్ వంటి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. రెగ్యులర్‌గా ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని అన్నారు. పోలీసులు ఆరోగ్యంగా ఉండి ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు పర్వతాలు, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలు ఏర్పాటు చేయాలని వినతి



కేంద్ర మంత్రి మహేంద్రనాథ్ పాండేతో మాట్లాడుతున్న నాయకులు

నారాయణపేట: జిల్లా కేంద్రానికి వచ్చిన కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండేను శనివారం అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కొలే జగన్నాథంతో పాటు పలువురు కలిశారు. తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమలు ఏర్పాటు చేసి ప్రభుత్వ పరంగా సహకరించాలని కోరుతూ శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. పరిశ్రమల ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం భూమి చూపించడం లేదన్నారు. పరిశ్రమల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన టీఎస్‌ఐఐసీ(తెలంగాణ స్టేట్ ఇండస్ట్రీరియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్) రియల్ ఎస్టేట్ సంస్థగా మారిందని చెప్పుకొచ్చారు. నిరుద్యోగ యువత పరిశ్రమల స్థాపనకు ప్రయత్నాలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం భూమి ఇవ్వడానికి నిరాకరిస్తోందని అన్నారు. బ్యాంకు వారు సైతం ఎంఎస్ఎంఈ నిధులు జిల్లాల వారీగా ఖర్చు చేయకుండా దారి మళ్లించడంతో యువతకు నిరాశే మిగులుతోందని ఆవేదన వ్యక్తపరిచారు. నిధుల వినియోగంపై జిల్లా కలెక్టర్ కనీసం సమీక్షలు నిర్వహించాలని అన్నారు. పరిశ్రమల ఏర్పాటు డీపీఆర్ ప్రకారం ప్రభుత్వమే ఉచితంగా భూమి అందించాలని కోరారు. డీపీఆర్ ప్రకారం ప్రభుత్వమే బ్యాంకు గ్యారంటీ ఉంటే 75 శాతం నిధులు యువతకు లోన్‌రూపంలో అందించాలని కోరారు. బ్యాంకు ఇచ్చిన లోన్ నాలుగు శాతం మాత్రమే వడ్డీ రూపంలో తీసుకోవాలన్నారు. ఇందుకు స్పందించిన కేంద్ర మంత్రి త్వరలోనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి వివరిస్తామన్నారు. తెలంగాణలో జరుగుతున్న అన్యాయం పై కేంద్ర అధికారులతో విచారణ జరిపించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసినవారిలో చీరాల జెలేంద్రచారీ, అవంచ మురళీ, ముత్తోజు మధు, మోహన్ రాజ్, వెంకటయ్యలు ఉన్నారు.

వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



మహబూబ్‌నగర్ క్రీడలు: వేసవి ఉచిత కరాటే శిక్షణా శిబిరాన్ని విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని జీకే షోటోకాన్ కరాటే డూ ఇండియా మహబూబ్‌నగర్ పట్టణ ఉపాధ్యక్షుడు మాస్టర్ నవీన్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీనివాస్‌కాలనీ పార్క్‌లో ఈనెల 1 నుంచి శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన వారికి పరీక్షలు నిర్వహించి బెల్టులు అందజేస్తామని అన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు, యువత శిక్షణా శిబిరంలో పాల్గొనవచ్చని, మిగతా వివరాల కోసం 8106901565 నంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

మద్దూరు: ప్రమాదవశాత్తు రాయిపడి ఓ వ్యక్తి మృతిచెందిన ఘటనిది. ఎస్‌ఐ శ్రీనయ్య కథనం ప్రకారం..మండలంలోని దమ్‌గాన్‌పూర్‌లో శనివారం గ్రామానికి చెందిన గుర్మిటికాల్ నారాయణ(38) తన కుమారుడితో కలిసి వ్యవసాయబావిలో ఈతకు వెళ్లాడు. కుమారుడు బావిలో ఈత కొడుతున్న క్రమంలో నారాయణ బహిర్భూమికి వెళ్లాడు. అక్కడ అదుపుతప్పి కింద పడిపోవడంతో అతడిపై ప్రమాదవశాత్తు రాయి పడింది. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకొని పోలీసులకు సమాచారం ఇచ్చారు. నారాయణ భార్య గుర్మిటికాల్ కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శీనయ్య తెలిపారు.

తహసీల్దార్ సన్మానం



నర్వ: మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రాజగణేష్‌ను శనివారం బీఎస్పీ నాయకులు సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ.. మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారంలో రైతులకు న్యాయం చేయాలని కోరారు. రాజకీయ పార్టీల ఒత్తిడికి లొంగకుండా పేద రైతుల పక్షాన నిలవాలన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండారి చంద్రశేఖర్, మక్తల్ అసెంబ్లీ అధ్యక్షుడు కందుకూరి శ్రీనివాసులు, మండల నాయకులు పుత్రసేన, వెంకటయ్య, శ్రీను, రమేష్, నరేందర్ తదితరులు ఉన్నారు.

బీజేపీలో చేరికలు



నర్వ: కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్‌పాండే సమక్షంలో మండలంలోని లంకాల యువకులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా నారాయణపేటలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పడాకుల శ్రీనివాసుల ఆధ్వర్యంలో లంకాల్ గ్రామానికి చెందిన నరేష్, అయ్యప్ప, రాజశేఖర్, శ్రీనివాసులుతో పాటు మరి కొంతమంది పార్టీలో చేరారు. వీరికి కేంద్ర మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.